టాప్ 150 వర్శిటీల్లో బొంబాయి, ఢిల్లీ ఐఐటిలు

ప్రపంచంలో టాప్ ర్యాంక్ మళ్లీ ఎంఐటిదే

న్యూఢిల్లీ : బుధవారం ప్రకటించిన క్యుఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ 2025 జాబితా ప్రకారం, బొంబాయి, ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఐఐటి)లు ప్రపంచంలోని అగ్రశ్రేణి 150 విశ్వవిద్యాలయాల్లో స్థానం పొందాయి. ఇక మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి) 13వ సారి ప్రపంచవ్యాప్తంగా టాప్ ర్యాంక్ నిలబెట్టుకుంది. ఐఐటి బొంబాయి నిరుటి 145 నుంచి 118కి అంటే 31 ర్యాంకులు పురోగమించగా ఐఐటి ఢిల్లీ తన ర్యాంక్‌ను 47 పాయింట్ల మేర మెరుగుపరచుకుని 150వ ర్యాంక్ సాధించింది. లండన్ కేంద్రంగా గల ఉన్నత విద్య విశ్లేషణ సంస్థ క్వాక్వరెల్లి సైమండ్స్ (క్యుఎస్) ప్రచురించిన ప్రతిష్ఠాత్మక ర్యాంకింగ్‌ల ప్రకారం, ఢిల్లీ విశ్వవిద్యాలయం తమ పట్టభద్రుల ఉద్యోగార్హత విషయంలో పేరు నిలుపుకుని 'ఉపాధి కల్పన ఫలితాల' కేటగరీలో ప్రపంచవ్యాప్తంగా 44వ స్థానంలో నిలచింది. ఈ ఎడిషన్ ర్యాంకింగ్‌లలో 46 విశ్వవిద్యాలయాతో భారత ఉన్నత విద్యా వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా ఏడవ అత్యంత ప్రాతినిధ్య వ్యవస్థగా, ఆసియాలో మూడవ వ్యవస్థగా నిలచింది. చైనా (మెయిన్‌ల్యాండ్) 71 విశ్వవిద్యాలయాలతో మొదటి స్థానంలోను, జపాన్ 49 విశ్వవిద్యాలయాలతో రెండవ స్థానంలోను ఉన్నాయి. భారత్ టాప్ 150 ర్యాంకింగ్‌లలో మరొక విశ్వవిద్యాలయం కలిగి ఉన్నది. ఐఐటి ఢిల్లీ 150వ ర్యాంక్‌లో ఉన్నది. ప్రపంచంలోని టాప్ 400 విశ్వవిద్యాలయాల్లో భారత్ నుంచి మరి రెండు ఎంట్రీలు ఉన్నాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయం (328వ ర్యాంక్), అన్నా విశ్వవిద్యాలయం (383వ ర్యాంక్) ఈ విభాగంలో అరంగేట్రం చేశాయి. భారత ఉపాధి కల్పన ఫలితాల స్కోర్ ప్రపంచ సగటు 23.8 కన్నా 10 పాయింట్లు దిగువన ఉన్నది. ఉద్యోగ అవసరాలు, పట్టభద్రుల నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించవలసిన, కొత్త పట్టభద్రులకు మరిన్ని అవకాశాలు సృష్టించవలసిన అవసరాన్ని ఇది ప్రతిబింబిస్తోంది.

40 ఏళ్ల తర్వాత పార్లమెంట్‌కు వరంగల్ మహిళ

మన తెలంగాణ/హైదరాబాద్ : చరిత్రాత్మక వరంగల్ పార్లమెంటు ఎంపిగా నాలుగు దశాబ్దాల తర్వాత మహిళ పార్లమెంట్ లో అడుగు పెడుతోంది. 1984లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి మహిళ ప్రాతినిధ్యం వహించింది. సుదీర్ఘకాలం తరువాత 2024 ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు స్థానం నుండి మరో మహిళకు చట్టసభలకు వెళ్లే అవకాశం వచ్చింది. మరో విశేషమేమిటంటే ఇద్దరూ డాక్టర్లే. ఆ మహిళా ఎంపిలే ఒకరు డాక్టర్ కల్పనా దేవి కాగా మరొకరు డాక్టర్ కడియం కావ్య. 1980 దశకంలో రాజకీయాల్లో మహిళలకు అంతంత ప్రాధాన్యత ఉన్న సమయంలో డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్న కల్పన దేవి 1984లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసి విజయం సాధించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ రావడం జరిగింది. వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసిన కల్పన దేవి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమాలుద్దీన్ అహ్మద్‌పై 8 వేల 456 ఓట్ల తో విజయం సాధించింది. కొత్తగా వచ్చిన తెలుగు దేశం పార్టీకి తోడు మహిళగా వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగింది. 1984లో కల్పన దేవి తరువాత ఎంపిగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి మహిళకు అవకాశం రాలేదు. 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనేక రాజకీయ పరిణామాల మధ్య కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో నిలబడింది. కావ్య అభ్యర్థిత్వం పై అనేక ఆరోపణలు, ప్రత్యర్థులు విమర్శలు తీవ్ర రాజకీయ చర్చకు దారితీసాయి. గెలుపే కష్టమనుకున్న సమయంలో 2 లక్షల 19 వేల 691 ఓట్ల మెజార్టీ తో రికార్డు సృష్టించింది. సమీప బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ పై విజయం సాధించింది. 40 సంవత్సరాల తరువాత రాణి రుద్రమ వారసురాలిగా పార్లమెంటులో అడుగుపెడుతుంది. కల్పన దేవి రాజకీయాల్లోకి రాకముందు. వరంగల్ నగరంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ నిర్వహిస్తూ డాక్టర్‌గా కొనసాగుతుంది. తెలుగు దేశం పార్టీ ఏర్పాటు తో రాజకీయాల్లో వచ్చిన కల్పన దేవి 1984 ఎన్నికై ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి సుదీర్ఘ కాలం వరంగల్ జిల్లా రాజకీయాల్లో కొనసాగారు. 2024 లో గెలిచిన కడియం కావ్య సైతం డాక్టర్. వైద్య విద్యను పూర్తి చేసిన కావ్య ప్రభుత్వ వైద్యురాలిగా కొనసాగుతూ తండ్రి కడియం శ్రీహరి వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చారు. 1984 లో 2024 లో వరంగల్ పార్లమెంట్ సభ్యులుగా పార్లమెంట్ లో అడుగుపెట్టారు. కల్పన దేవి తరువాత 2008 లో వరంగల్ పార్లమెంట్ కు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున కొండ సురేఖ పోటీ చేసే అవకాశం వచ్చినా విజయం సాధించలేదు.

ప్రత్యేక హోదా కోసం పట్టుబట్టండి

టిడిపి అధినేత చంద్రబాబుకు షర్మిల సూచన

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎపి అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబుకు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు కాంగ్రెస్ పార్టీ ఎపి చీఫ్ వైఎస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని ఈ సందర్భంగా షర్మిల పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేయాలని చంద్రబాబును కోరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. లోక్ సభ ఫలితాల తర్వాత ఎన్డీఏ కూటమిలో టిడిపి కీలకంగా మారిన నేపథ్యంలో కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చే విషయంలో పలు కీలక అంశాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎపికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీల అమలుకు పట్టుబట్టాలని చంద్రబాబును షర్మిల డిమాండ్ చేశారు. విభజన హామీలకు కట్టుబడతామని హామీ ఇస్తేనే కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వాలని కోరారు. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసేలా, రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలిచ్చేలా చూడాలన్నారు. రాజధాని నిర్మాణం జరగాలని, సంక్షేమం, అభివృద్ధి సమానంగా సాగాలని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచన చేసి, ప్రత్యేక హోదా కోసం ఎన్డీఏ కూటమి సమావేశంలో పట్టుబట్టాలని కోరారు. కాగా, ప్రజల పక్షాన కాంగ్రెస్ చేపట్టిన పోరాటాన్ని, జనం గొంతుకగా పార్టీ తీసుకున్న స్టాండ్ ను ఇకపైనా కొనసాగిస్తామని ఎపిసిసి చీఫ్ షర్మిల ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

నీట్‌లో సత్తా చాటిన మైనారిటీ గురుకుల విద్యార్థులు

మన తెలంగాణ/హైదరాబాద్ : నీట్ ఫలితాల్లో మైనా రిటీ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మైనారిటీ గురుకుల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు మై నారిటీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అయేషా మసరథ్ ఖానమ్ తెలిపారు. నీట్ కు 206 మంది మైనారిటీ గురుకులాల విద్యార్థులు హాజరు కాగా 137 మంది (85 మంది బాలురు), 52 మంది బాలికలు) అర్హత సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని బార్కస్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ నుండి 40 మంది విద్యార్థులు నీట్‌కు హాజరు కాగా 40 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. జహీరాబాద్ అల్లోల్ మైనారిటీ గురుకులానికి చెందిన 64 మంది బాలురు నీట్‌కు హాజరు కాగా 45 మంది క్వాలిఫై అయ్యారు.
ఆల్లోల్ గురుకులానికి చెందిన 102 మంది బాలికలు నీట్‌కు హాజరు కాగా 52 మంది క్వాలిఫై అయినట్లు అయే షా మసరథ్ తెలిపారు. గత ఏడాది 170 మంది విద్యార్థులకు గాను 138 మంది నీట్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. గత సంవత్సరం 10 మంది విద్యార్థులు ఎంబిబిఎస్‌లో ఫ్రీ సీట్స్ పొందితే, ఈ ఏడాది 47 మంది ఫ్రీ మెడికల్ సీట్స్ పొందినట్లు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులకు, సిబ్బందిని ఆమె అభ ఇనందించారు.

తెలంగాణ గవర్నర్‌తో చంద్రబాబు భేటీ

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు బుధవారం ఢిల్లీ వెళ్ళిన టిడిపి అధినేత చంద్రబాబు తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశం ముగిసిన తర్వాత ఢిల్లీ నుంచి విజయవాడుకు బయలుదేరే ప్రోగ్రామ్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. నేరుగా విమానాశ్రయానికి వెళ్లేలా షెడ్యూలు రూపొందినా అక్కడి తెలంగాణ భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్ ఉన్నట్లు వచ్చిన సమాచారంతో శబరి బ్లాక్‌కు వెళ్లి కలుసుకున్నారు. ఎపిలో అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి భారీ మెజారిటీతో గెలుపొందిన తర్వాత వారిద్దరి మధ్య భేటీ జరిగింది. ఇది మర్యాదపూర్వక భేటీ యేనని తెలుగుదేశం వర్గాలు పేర్కొన్నాయి. ఇద్దరి మధ్యా సుమారు 30 నిమిషాల పాటు భేటీ జరిగింది.

మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యం: పిడమర్తి రవి

మన తెలంగాణ/హైదరాబాద్ : మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధ నే లక్ష్యంగా కృషి చేస్తామని మాదిగ జేఏసి వ్యవస్థాపకుడు, తొలి ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా పిడమర్తి రవి అధ్యక్షతన మాదిగల జనసభ గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

పర్యావరణ సమతుల్యం లేకే విపత్తులు : కోదండరెడ్డి

మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రపంచంలో పర్యావరణ సమతుల్యం లేక అనేక విపత్తులు వస్తున్నాయని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన బుధవారం గాంధీభవన్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మా ట్లాడుతూ పర్యావరణ సమతుల్యం లేకపోవడం వల్లే దుబాయ్ వర్షాలతో అతలాకుతలం అవుతోందన్నారు. ఒక్కప్పుడు పర్యావరణ సమతుల్యంతో సహజంగా వర్షాలు పడేవని, ఇప్పుడు అన్ని కాలాల్లో వ్యత్యాసాలను చూస్తున్నామన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
ఆదర్శ్ నగర్ బ్రాంచ్, 1-1-336/88, వివేక్ నగర్, చిక్కడ్‌పల్లి, హైదరాబాద్- 500020

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 20.02.2024**తో జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం **రుణగ్రహీతలైన మెస్సర్స్ శ్రీ కృష్ణ ఫ్యాబ్రిక్స్ (పార్టనర్ షిప్ సంస్థ) ప్రతినిధిగా పార్టనర్స్ (1) శ్రీ హితేష్ కుమార్ (2) శ్రీమతి ప్రీతి గుప్త & హామీదారు శ్రీమతి రమా బాయి** వారిని నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తం **తేది: 20.02.2024** నాటికి **రూ. 1,01,92,499.11 (రూపాయలు ఒక కోటి ఒక లక్షా తొంభై రెండు వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మరియు పైసలు పదకొండు మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన రేటు వంతున దానిపై భవిష్య వడ్డీ + వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తం చెల్లించులో విఫలమైనందున ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకి/తమకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు ఈ క్రింద తెలిపిన ఆస్తిని **31 మే, 2024న (లాంఛనప్రాయముగా) స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి పార్టనర్స్‌ను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆదర్శ్ నగర్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన రుణబకాయి మొత్తం **రూ. 1,03,20,928.87 (రూపాయలు ఒక కోటి మూడు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు ఎనభై ఏడు మాత్రమే)** + చెల్లింపు తేదీ వరకు 01.06.2024 నుండి దానిపై భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులకు లోబడి ఉండును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలిసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ:
ఎస్ఆర్ఓ బంజారాహిల్స్ వద్ద తనఖా డీడ్ నెం. 2084/2023 తేది: 27.03.2023 ప్రకారం హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.12, మున్సిపల్ నెం. 8-2-703/ఎఎ/జని/302 గల 13,156 చ.గ.లు (పిటిఐఎన్ నెం. 1100843738)లోని 106 చ.గ.ల విస్తీర్ణము గల భూమి దామాషా అవిభాజ్య వాటా శ్రీమతి రమా బాయి (హామీదారు) పేరున ఉండి "యాకలిఫ్టన్ బ్లాక్- అమృత వ్యాలీ"లోని ఫ్లాట్ నెం.302 గల స్థిరాస్తి యొక్క తనఖా. **సరిహద్దులు: ఉత్తరం:** 80'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి భవనము, **తూర్పు:** పొరుగువారి భవనము, **పడమర:** పొరుగువారి భవనము.
తేది: 31.05.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
సిద్దిపేట బ్రాంచ్, 8-1-44, కృష్ణారెడ్డి చాంబర్స్, సిద్దిపేట - 502103. తెలంగాణ, ఇండియా
ఫోన్: 08457-220633, 220833, ఇ-మెయిల్: siddip@bankofbaroda.co.in, www.bankofbaroda.com,

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8 (6) క్రింద అమ్మకం ప్రకటనకు ముందు నోటీసు (ముందస్తు అమ్మకం ప్రకటన)

దిగువ వారికి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు శ్రీ అనంతోజు భాస్కరా చారి, చిరునామా: ఫ్లాట్ నెం.జి-2, ఇం.నెం.8-4-76& 8-4-76/1, సాయి మార్కండేయ హరిప్రియ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, కంచరివాడ, సిద్దిపేట.502103.
డియర్ సర్/మేడమ్
రిఫరెన్స్: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI ACT 2002)లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) మరియు/లేదా 8(6) క్రింద నోటీసు
పైన తెలిపిన సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మరియు రూల్ 3తో చదవబడుతూ సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ బ్యాంక్ ఆఫ్ బరోడా, అధీకృత అధికారిగా దిగువ సంతకముదారు తేది: 04.06.2022 (డిమాండ్ నోటీసు తేది)న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: శ్రీ అనంతోజు భాస్కరా చారి (రుణగ్రహీత(లు), హామీదారు (లు)/ కార్పొరేట్ హామీదారు (ల)తో పాటు)** సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/కార్పొరేట్ హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు రూల్స్ యొక్క రూల్ 4 మరియు/లేదా రూల్ 8తో చదవబడుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు **తేది: 22.10.2022 (ఆస్తి స్వాధీనత తేది)**న స్వాధీనము చేసుకున్న దిగువ మరింత నిర్దిష్టంగా వివరించిన ఆస్తి/ఆస్తుల (ఇక మీదట సదరు ఆస్తులుగా రెఫర్ చేయబడును)ను స్వాధీనము చేసుకున్నారు.
మరియు SARFAESI ACT 2002లోని సెక్షన్ 13(4) (ఎ) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బ్యాంకు బకాయిలను రాబట్టుకొనేందుకు ప్రతిపాదించినారు.
దిగువ మరింత పూర్తిగా వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఏ తేదీనైన ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఏలా ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికపై విక్రయించబడును. ఇ-వేలం ద్వారా ఆస్తి వేలం చేయాలని బ్యాంకు ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడు ప్రత్యేకంగా బహిరంగ ఇ-వేలం ప్రకటన మీకు పంపబడుతుంది.
రుణగ్రహీత(లు)/హామీదారు(ల) నుండి బకాయి ఉన్న మొత్తం తేది.26.05.2022 నాటికి **రూ. 16,14,733/- (రూపాయలు పదహారు లక్షల పద్నాలుగు వేల ఏడు వందల మూడు మాత్రమే) + 26.05.2022** నుండి వర్తించే మరియు చార్జీలు సదరు ఆస్తుల అమ్మకం ద్వారా వసూలు చేసుకోబడును. మీచే అమలు చేయబడిన సెక్యూరిటీ/ఫైనాన్షియల్/హామీ ఒప్పందం ప్రకారం ఈ నోటీసులో తెలిపిన మొత్తాలను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖా పెట్టిన ఆస్తివివరాలు
సెక్యూర్డ్ ఆస్తులు (స్థిర/చరాస్తులు) వివరణ: సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలం, కంచరివాడ వద్ద ఉన్న 750 చ.అ.ల ఆర్సిసి ఫ్రేం ఏరియాతో 21.73 చ.మీ.లకు సమానమైన 26 చ.గ.ల విస్తీర్ణం గల అవిభాజ్య వాటాతో సాయి మార్కండేయ హరిప్రియ రెసిడెన్సీలోని గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి నెం.8-4-76 & 8-4-76/1లతో ఫ్లాట్ నెం.జి-2 కలిగిన ఆస్తి యావత్తు. ఫ్లాట్ జి-2 **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** డక్ట్ & ఫ్లాట్ నెం.జి-1, **పడమర:** ఫ్లాట్ నెం-జి-3, అపార్ట్‌మెంట్ **సరిహద్దులు: తూర్పు:** 21' రోడ్డు, **పడమర:** ఇం.నెం.12-5-75/8/ఎఫ్ (ఫ్లాట్ నెం.110), **ఉత్తరం:** 21' రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.108.
తేది: 06.06.2024, ప్రదేశము: సిద్దిపేట సం/- అధీకృత అధికారి, & చీఫ్ మేనేజర్ బ్యాంక్ ఆఫ్ బరోడా

ఫారం ఎ
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద)
కర్మనోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క, రుణదాతలకు హెచ్చరిక కొరకు

సంబంధిత వివరములు		
1.	కార్పొరేట్ డెటార్ యొక్క పేరు	కర్మనోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేట్ అయిన తేది	24.07.2020
3.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేట్ అయిన / నమోదైన అధికారి	కంపెనీల రిజిస్ట్రార్ - ముంబాయి
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./పరిమిత లయబిలిటి గుర్తింపు నెం.	U93090MH2020PTC342527
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయము మరియు ప్రధాన కార్యాలయ (ఏవైనా ఉంటే) చిరునామా	బి-702, 7వ అంతస్తు, నీలకాంత్ బిజినెస్ పార్క్, కిరోల్ గ్రామం, బస్ డిపో దగ్గర, విద్యావిహార్, ముంబాయి సిటీ, ముంబయి, మహారాష్ట్ర, ఇండియా-400086
6.	కార్పొరేట్ డెటార్ యొక్క దివాలా ప్రారంభ తేది	21.05.2024 (ఆర్డర్ కాపి గౌ॥ ఎన్‌సిఎల్‌టి పోర్టల్‌లో తేది: 04.06.2024న అప్‌లోడ్ చేయబడినది)
7.	దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపు తేది సుమారుగా	17.11.2024 (ఇన్‌సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ ప్రారంభ తేది నుంచి 180వ రోజు)
8.	మధ్యంతర తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నం.	రాజేష్ సురేష్‌చంద్ర శేత్ ఐబిబిఐ రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-002/IP-N01021/2020-2021/13298
9	బోర్డు వద్ద నమోదైన మధ్యంతర తీర్మాన నిపుణుల చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: బి-55, శక్తిదల్ సొసైటి, 7వ అంతస్తు, అజాద్ లేన్, ఆఫ్ ఎసివి రోడ్, ఆంధేరి వెస్ట్, సాపర్‌స్కాట్ దగ్గర, ముంబయి సిటీ, మహారాష్ట్ర-400058 ఇ-మెయిల్: rajeshshethsbi@gmail.com
10.	మధ్యంతర తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా మరియు ఇ-మెయిల్	ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రాజేష్ సురేష్‌చంద్ర శేత్, మధ్యంతర తీర్మాన నిపుణులు, బిడిఓ రీస్ట్రక్చరింగ్ అడ్వైజరి ఎల్ఎలపి, లెవెల్-9, ది రుబి నార్త్ వెస్ట్ వింగ్, సేనాపతి బాపత్ రోడ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028, మహారాష్ట్ర, ఇండియా, కర్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ ఇ-మెయిల్ ఐడి: ipkarkinos@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేది	18.06.2024
12.	మధ్యంతర తీర్మాన నిపుణుల ద్వారా సెక్షన్ 21 సబ్‌సెక్షన్ (6ఎ)లోని క్లాజ్ (బి) క్రింద సేకరించిన క్రెడిటార్ల వర్గీకరణ	లేదు, వర్తించదు
13.	ఒక తరగతిలో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించేందుకు గుర్తించబడిన తీర్మాన నిపుణుల పేర్లు (ఒక్కొక్క తరగతికి మూడు పేర్లు)	లేదు, వర్తించదు
14.	ఎ) సంబంధిత ఫారములు మరియు	(ఎ) వెబ్‌లింక్: క్లయిమ్ దాఖలు- cirpkarkinos.dcirrus.co సంబంధిత ఫారముల లభ్యత: https://ibbi.gov.in/en/home/downloads ఏవేని స్పష్టీకరణలు/వెబ్‌సైట్ యాక్సెసింగ్‌లో ఇబ్బంది ఉన్నట్లయితే లేదా సంబంధిత ఫారము కొరకు ipkarkinos@gmail.com కు వ్రాయవలెను. క్లయిములు పంపడానికి భౌతిక చిరునామా: రాజేష్ సురేష్‌చంద్ర శేత్, మధ్యంతర తీర్మాన నిపుణులు, బిడిఓ రీస్ట్రక్చరింగ్ అడ్వైజరి ఎల్ఎలపి, లెవెల్-9, ది రుబి నార్త్ వెస్ట్ వింగ్, సేనాపతి బాపత్ రోడ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028, మహారాష్ట్ర, ఇండియా
	బి) లభించు అధీకృత ప్రతినిధుల వివరములు	(బి) వర్తించదు

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్‌వారు **కర్మనోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క కార్పొరేట్ దివాలా తీర్మాన ప్రక్రియ (సిఐఆర్‌పి)ను తేది: 21 మే, 2024న ప్రారంభమగునని ఆదేశించారు. (ఆర్డర్ కాపి గౌ॥ ఎన్‌సిఎల్‌టి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడినది మరియు తేది: 04.06.2024న బజార్‌పిలో లభించును).
కావున **కర్మనోస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క క్రెడిటార్లను కోరడమేమనగా మధ్యంతర తీర్మాన నిపుణుల చిరునామా అనగా పైన తెలిపిన ఎంట్రీ నం. 10లోని చిరునామాకు 18 జూన్, 2024న లేదా ఆలోగా వారి తగిన నిరూపణలతో తప్పనిసరిగా లింక్ cirpkarkinos.dcirrus.co దర్శించి క్లయిములు దాఖలు చేయవలసిందిగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలను కోరడమేమనగా, క్లెయిమ్ రుజువును కేవలం ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా మాత్రమే లింక్ cirpkarkinos.dcirrus.co దర్శించడం ద్వారా దాఖలు చేయమని కోరడమైనది. ఇతర రు